క్లుప్తంగా

పుష్కర నదీ జలాలతో వినాయకుడికి అభిషేకం



సంపత్ విజయ గణపతికి నదీ జలాలతో అభిషేకం చేస్తున్న అర్చకులు

బోట్‌క్లబ్: దేశంలో పుష్కరాలు నిర్వహించే 12 నదుల పవిత్ర జలాలతో వినాయకుడికి అభిషేకం చేశారు. స్థానిక డీసీ కార్యాలయం వద్ద ఉన్న సంపత్ విజయ గణపతికి మంగళవారం పుష్కర నదీ జలాలతో అభిషేకం చేశారు. గంగా, యమున, సింధు, కావేరి, సరస్వతీ, తుంగభద్ర, కృష్ణా, గోదావరి వంటి నదీ జలాలు ఉన్న కలశాలతో మంగళ వాయిద్యాలతో నగరంలో పలు ప్రాంతాల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. జిల్లా దేవదాయశాఖాధికారి కనపర్తి నాగేశ్వర్రావు, ఆలయ ఈఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ అభిషేకం నిర్వహించారు.

పోషకాహారంపై అవగాహన అవసరం

బాలాజీచెరువు: నేటి కాలంలో యువతకు పోషక ఆహారంపై అవగాహన ఉండాలని ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.కరుణ పేర్కొన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో నేషనల్ న్యూట్రిషన్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పోషక ఆహారంపై అవగాహన కల్పించారు. విద్యార్థులచే పోషక ఆహార స్టాల్స్ ఏర్పాటు చేసి వాటి విలువలు తెలియజేశారు. 1973లో జాతీయ పోషక ఆహార వారోత్సవాలు మొదటగా అమెరికాలో తీసుకువచ్చారని, ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించేలా చేయడమే వారోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగశ్రీకాంత్, అధ్యాపకులు కుమారి, నవ్య, నాగవల్లి పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ



అరట్లకట్టలో దోమల నివారణ మందు పిచికారీని పరిశీలిస్తున్న సర్పంచ్ సత్యవేణి

కరప: అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా పారిశుధ్య పనులు నిర్వహిస్తూ, డ్రెయిన్లలో దోమల నివారణకు ఎమేట్ మందును పిచికారీ చేయిస్తున్నట్టు గ్రామ సర్పంచ్ గోపి సత్యవేణి తెలిపారు. అరట్లకట్టలో మంగళవారం పారిశుధ్య పనుల నిర్వహణ, దోమల నివారణ మందు పిచికారీని ఆమె పరిశీలించి, గ్రామస్తులతో మాట్లాడారు. వైరల్ జ్వరాలు, డెంగీ, చికున్‌గున్యా వంటి జ్వరాలు సోకకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ఆవరణలో నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు.

ఎలుకల నియంత్రణపై నేడు అవగాహన

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో బుధవారం ఎలుకల నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయశాఖాధికారి ఎన్.విజయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరిపంటను ఎలుకలు పాడుచేయకుండా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ కార్యక్రమంలో వివరించనున్నట్టు ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రశాంత వాతావరణంలో జీవించాలి



చెందుర్తిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై రామకృష్ణ

పిఠాపురం: ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని గొల్లప్రోలు ఎస్సై ఎస్.రామకృష్ణ ప్రజలకు సూచించారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం గొల్లప్రోలు మండలం చెందుర్తిలో ప్రజలతో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేయవద్దని, విద్యార్థులు చదువులో రాణించి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోకి రావాలని సూచించారు. చెందుర్తి పరిసర ప్రాంతాలను సందర్శించి, డ్రోన్ సహాయంతో నేరాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గొల్లప్రోలు పోలీసులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత వైఎస్సార్

- వాడవాడలా మహానేత వర్ధంతి
- ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు నేతలు, అభిమానుల నివాళులు



వాకలపూడిలో మహానేతకు నివాళులర్పిస్తున్న నాయకులు



అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి నివాళులు



వేళంగిలో నివాళులర్పిస్తున్న నాయకులు



కరపలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ, వైఎస్సార్ సీపీ నాయకులు

కరప: పెద్ద చదువులు చదవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్.. పేదలకు పెద్ద జబ్బులొస్తే ఆదుకునేందుకు ఆరోగ్యశ్రీ.. పుడమి పుత్రుని కోసం జలయజ్ఞం.. ఉచిత విద్యుత్ ఇలా ఒకటీ రెండూ కాదు అన్ని వర్గాలకీ అండదండగా నిలిచి వారి శ్రేయస్సుకు అహరహం పాటు పడిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి. ఆయన కాలం చేసి 16 సంవత్సరాలైనా ప్రజల మనసులలో నేటికీ సజీవంగా కొలువున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ఆయన భాగస్వామ్యం ఎనలేనిది. ఆయన పాలనా కాలంలో ప్రయోజనం పొందని కుటుంబం లేదంటే అతిశయోక్తి కాదు. ఆయన కార్య దీక్ష అనన్య సామాన్యం. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా వాడవాడలా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు ప్రజలు నివాళులు అర్పించారు. మండలంలో గ్రామగ్రామాన మహానేత రాజన్న వర్ధంతిని వైఎస్సార్ సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ ఎదురుగా ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెంకే సత్తిబాబు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సుబ్బారావు, ఎంపీపీ శ్రీలక్ష్మి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచితవిద్యుత్, పింఛన్లతో వేలాది కుటుంబాలలో వెలుగులు నింపిన మహనీయుడు అని కొనియాడారు. వేములవాడలో వైఎస్సార్ సీపీ జిల్లా ఏక్టివ్ కార్యదర్శి కమిడి శంకర్, గ్రామకమిటీ అధ్యక్షుడు బండే వీరబాబు, వ్రజపు కామేశ్వరరావు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. వేళంగిలో పార్టీ నాయకులు జె.రాంబాబు, కొండ, అప్పారావు, యండమూరులో గ్రామకమిటీ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, షేక్‌దరియా, వసుం గంగారావు, సుకుమార్‌లు, పెదకొత్తూరులో గ్రామకమిటీ అధ్యక్షుడు చింతా బుజ్జి, నడకుదురులో పార్టీ నాయకుడు దాలిపర్తి శ్రీనివాస్ తదితర పార్టీ కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు పెంకే సత్తిబాబు, సాదే లోహిదాస్, నక్కా సత్తిబాబు, చోడిశెట్టి చంటి, మారెళ్ల వెంకటరమణ, నాగల బాలాజీ, దివ్యాంగుడు పితాని శ్రీనివాస్, కొత్త రవి, ఎంపీటీసీ చెక్కపల్లి ఫకీర్రావు, సర్పంచ్ వెలుగుబంటి సీతారామరాఘవ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్‌లో..

కాకినాడ రూరల్: సంక్షేమ పథకాల ప్రదాత రాజన్న అని, మహానేతగా ప్రజల గుండెల్లో ఆయన నిలిచిపోయారని గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్నప్రసాద్ ఆధ్వర్యంలో మహానేత వర్ధంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ నాలుగు సార్లు కడప ఎంపీగాను, ఆరు సార్లు పులివెందుల ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఘనత రాజశేఖరరెడ్డికి దక్కుతుందన్నారు. రాజకీయాల్లో ముక్కుసూటిగా, నిర్మోహమాట ధోరణికి రాజశేఖరరెడ్డి ప్రసిద్ధుడని పేర్కొన్నారు. 2003లో మండుటెండలో 1500కిలో మీటర్లు మూడు నెలల పాటు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన నేత వైఎస్సార్ అన్నారు. ముఖ్యమంత్రిగా 108 సేవలు, ఆరోగ్య శ్రీ, రైతు రుణమాఫీ, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆయనను సంక్షేమ ప్రదాతగా నిలిపాయన్నారు. ఆయన మరణం బాధకరమని, ప్రజల మనసులలో చిరంజీవిగా నిలిచారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రసాద్‌నాయుడు, శ్రీనగేష్, బుద్ధరాజు సత్యనారాయణరాజు, ధర్మచంద్రరాజు, తదితరులు పాల్గొన్నారు.

వాకలపూడిలో..

మండలంలోని వాకలపూడిలో వైఎస్సార్ సీపీ నేతలు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు గొల్లపల్లి జగన్ ఆధ్వర్యంలో గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కరీం బాషా, మహిళా విభాగం గ్రామ కమిటీ అధ్యక్షురాలు నల్లా రాణి, సీనియర్ నాయకులు గంపల సత్యనారాయణ, ఇసరపు అప్పారావు, గొల్లపల్లి కాశీ, బొడ్డు శ్రీను, కొల్లుబోయిన భవాని, లాయర్ ప్రసన్న, వీరబాబు, అప్పారావు, కడియాల రాజు, కర్రి చక్రధర్ తదితరులు నివాళులర్పించారు. వైఎస్సార్ పాలనలో అందుకున్న సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుని ఆయనను స్మరించుకున్నారు.



యండమూరులో..



వేములవాడలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న పార్టీ నాయకులు

పొలంబడితో రైతులకు మెళకువలు

జిల్లా వ్యవసాయ జేడీ విజయ్‌కుమార్



వాకాడలో రైతులు, వ్యవసాయాధికారులతో కలసి కార్యక్రమంలో పాల్గొన్న జేడీఏ విజయ్‌కుమార్

కరప: వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను, సాగు మెళకువలను వివరించి రైతులను నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు, తక్కువ పెట్టుబడులతో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకుడు డాక్టర్ ఎస్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలం వాకాడలో మంగళవారం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వారం, వారం నిర్వహించే ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని, వ్యవసాయాధికారుల సూచనలు ఆకళింపు చేసుకోవాలన్నారు. సాగులో యాంత్రపరికరాల వినియోగం, ఆధునిక పద్ధతులను వ్యవసాయాధికారులు వివరిస్తారన్నారు. పక్క రైతు చేసేది అనుసరించకుండా, అవసరం మేరకే ఎరువులు, పురుగు మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులను పొలంలోకి తీసుకెళ్లి కాలానుగుణంగా అనుసరించాల్సిన విధి, విధానాలను, శత్రు, మిత్ర పురుగుల గురించి, పంటతెగుళ్ల గురించి వివరిస్తున్నట్టు జేడీఏ తెలిపారు. గ్రామంలోని రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేడీఏ కోరారు. పీఏసీఎస్ చైర్మన్ దూడల నారాయుడు, కరప సబ్ డివిజన్ ఏడీఏ కె.బాబూరావు, ఎంఏఓ ఇమ్మిడిశెట్టి సత్య, ఏఈఓలు ఎంవీ సతీష్, బి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



రోప్ బండిళ్లను అందిస్తున్న హరీష్

బోట్‌క్లబ్: వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగవని కాకినాడ ట్రాఫిక్ సీఐ రామారావు అన్నారు. కాకినాడ టూటౌన్ బ్రిడ్జిపై ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు అవసరమైన రోప్ బండిల్స్‌ను హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ మంగళవారం సీఐకు అందజేశారు.

నిత్య నూతనం అభిజ్ఞాన శాకుంతలం

బోట్‌క్లబ్: కవి కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం నిత్య నూతన సాహితీ తరంగమని అష్టావధాని, వ్యాకరణ కోవిదుడు కాకరపర్తి దుర్గాప్రసాద్ అన్నారు. వేలాది సంవత్సరాలు దాటిన తర్వాత కూడా కాళిదాసును అధిగమించిన వారు సాహిత్య లోకంలో లేరని, ఆ విశిష్టతకు కారణం ఆయన రాసిన అభిజ్ఞాన శాకుంతలం వంటి నిత్య నూతన కావ్య నాటకాలేనన్నారు. వేణుగోపాల సంస్కృత ప్రచార సభలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాళిదాసు కవికుల తిలకుడు కావడానికి ఆయన రచనా శైలి, అమృతవాహిని వంటి శ్లోకాలేనని కాకపర్తి వివరించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ వైద్యురాలు, రచయిత డాక్టర్ కాళ్లకూరి శైలజ మాట్లాడుతూ సంస్కృత ప్రచార సభ నిర్వహించే కార్యక్రమాల ద్వారా సమాజానికి మన మూలాలను గూర్చి గుర్తు చేస్తున్నారని ప్రశంసించారు. ప్రచారసభ గౌరవాధ్యక్షుడు జీవీ కృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శి పీఎస్ఎస్ కిరణ్ అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్కృత ప్రచార సభ గౌరవ సలహాదారు కాశీభొట్ల సత్యనారాయణ, అధ్యక్షుడు జీవీకే వర్మ, కార్యనిర్వాహక కార్యదర్శి సరిపెల్ల శ్రీరామ చంద్రమూర్తి పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న అష్టావధాని, వ్యాకరణ కోవిదుడు దుర్గాప్రసాద్

సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు కృషి



పాఠాలు బోధిస్తున్న వయోజన విద్యా శాఖ ఉపసంచాలకుడు పసుపులేటి పోశయ్య

పిఠాపురం: అక్షరాస్యులు మాత్రమే సమాజంలో జరిగే అన్యాయాన్ని ప్రశ్నించగలరని తద్వారా అవినీతిని అరికట్టవచ్చని వయోజన విద్యా శాఖ ఉపసంచాలకులు పసుపులేటి పోశయ్య సూచించారు. పిఠాపురంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు వయోజన విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశాల మేరకు మెప్మా కేంద్రంలో అక్షరాస్యతా కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పిఠాపురం నియోజకవర్గం వంద శాతం అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ఉప్పాడ కొత్తపల్లిలో గతంలో జరిగిన అక్షర ఆంధ్రా ఉల్లాస్ కార్యక్రమంలో ఉపయోగించిన అక్షర వెలుగు వాచకాలు సేకరించి పిఠాపురంలో 7, గొల్లప్రోలు 3 అక్షరాస్యతా కేంద్రాలు ప్రారంభించామన్నారు. కాకినాడ జిల్లాలో సెప్టెంబర్ 8 అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా అన్ని కేంద్రాల్లో అభ్యాసన ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నామా కనకారావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరికి చూపు

కరప: నేత్రదానం చేయడంవల్ల మరణానంతరం కూడా ఇద్దరికి కంటిచూపును ప్రసాదించి, వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని ఆప్తాల్మిక్ ఆఫీసర్లు కె.చంద్రశేఖరరావు, ఎస్‌వీవీ సత్యనారాయణ అన్నారు. 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ శ్రీవిద్య ఆదేశాల మేరకు స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో నేత్రదానం ఆవశ్యకతను వివరించి అవగాహన కల్పించారు. ఏ వయసు వారైనా నేత్రదానం చేయవచ్చన్నారు. మరణానంతరం నేత్రదానం చేసేలా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అనంతరం నేత్రదానం చేయండి, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించండి అంటూ నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ డాక్టర్ సయ్యద్ ఖతీజా సత్తారి అఫ్రోజ్, వైద్యసిబ్బంది మరియమ్మ, గోపి, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



నేత్రదానంపై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు

నేత్రదానంపై అవగాహన

బాలాజీచెరువు: జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం పాదచారులకు అవగాహన కల్పించారు. బాదం బాలకృష్ణ ఐబ్యాంక్ వ్యవస్థాపకుడు బాలకృష్ణ మాట్లాడుతూ నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించవచ్చని, నేత్రదానంపై ఇప్పటికీ అవగాహన లేక ముందుకు రావడం లేదన్నారు. అవగాహన పెంచుకుని బంధువులతో పాటు స్నేహితులకు తెలియజేయాలని కోరుతూ కరపత్రాలు అందజేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐబ్యాంక్ సిబ్బంది నాని, రామ్ కుమార్ పాల్గొన్నారు.

శామ్యూల్ సాగర్‌కు అభినందనలు



శామ్యూల్ సాగర్‌ను సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తాళ్లరేవు: వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దొమ్మేటి శామ్యూల్ సాగర్‌ను మంగళవారం పలువురు అభినందించారు. స్థానిక క్రీం కాంపౌండ్‌లోని ఆయన స్వగృహంలో చింతలపాటి శ్రీనివాసరాజు, కాదా గోవింద కుమార్, బి.వీర మోహన్, కొపనాతి నాగరాజు, కోరుకొండ కిరణ్ కుమారి, కొటికెలపూడి చందు, వేగేశ్న రమేష్‌రాజు, చిట్టూరి చలపతి, నందికోళ్ల శ్రీమన్నారాయణ, పెయ్యల కొండబాబు, కాకర్లపూడి కృష్ణంరాజు, అమలాపురపు రాజు, రేకాడి వెంకటేశ్వర్లు, కొక్కిలిగడ్డ లోకేష్, కట్టా దుర్గారావు, పెయ్యల శ్రీనివాస్, శ్రీకాంత్, హేమసుందర్, గునిపే విష్ణు, శ్రీనివాస్, కామేశ్వరరావు తదితరులు కలిశారు. దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

పోరాటానికి సిద్ధం కావాలి

యానాం: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే శాంతియుత పోరాటానికి యానాం పరిసర ప్రాంతాల మాలలు సిద్ధం కావాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఆయన మంగళవారం యానాం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. దళితుల ఐక్యతను దెబ్బతీసేందుకే వర్గీకరణ అనే అతి పెద్ద రాజకీయ కుట్ర చేశారని ఆరోపించారు.

కొనసాగుతున్న మున్సిపల్ సిబ్బంది ఆందోళన



నిరసన తెలుపుతున్న మున్సిపల్ సిబ్బంది

యానాం: బకాయి వేతనాలు, ఏడవ వేతన సంఘ సిఫారసులు అమలు చేయాలనే డిమాండ్లతో పుదుచ్చేరి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు యానాం మున్సిపల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న మున్సిపల్ సిబ్బంది నిరసన మంగళవారానికి 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక నాయకుడు తోటరాజు.. ఆందోళన కారులకు శిబిరం వద్ద భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

దేవస్థానం భూముల ఆక్రమణపై విచారణ

ఐ.పోలవరం: గుత్తెనదీవి గ్రామంలోని ఆంజనేయ స్వామి, రాజేశ్వరస్వామి వారి దేవస్థానం భూముల ఆక్రమణ, కార్యనిర్వహణాధికారిపై వచ్చిన ఫిర్యాదులపై మంగళవారం దేవదాయశాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఈవోతో పాటు సిబ్బంది చేసిన తప్పిదాలను గుర్తించారు. కాగా.. ఆలయాల్లో జరుగుతున్న భూఆక్రమణలు, ఈవో విధుల నిర్వహణలో వైఫల్యంపై గత నెల 25న గ్రామస్తులు.. కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కనీసం ఆలయంలో దీప ధూప నైవేద్యాలకు నిధులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విచారణ చేయాల్సిందిగా జిల్లా దేవదాయశాఖ సహాయ కమిషనర్‌ను ఆదేశించారు. ఆ మేరకు దేవదాయశాఖ అధికారులు ఆలయ ప్రాంగణంలో కార్యనిర్వహణాధికారి, గ్రామస్తులను విచారించారు.

స్కాలర్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దాపురం: ఇంజినీరింగ్ విద్యార్థులకు రిలయన్స్ ఫౌండేషన్ కల్పిస్తున్న స్కాలర్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలని రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ బర్రే నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని దివిలి కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం స్కాలర్‌షిప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్ రాత పరీక్ష నిర్వహించి మెరిట్ సాధించిన విద్యార్థులకు రూ.50 వేల చొప్పున నాలుగేళ్ల పాటు స్కాలర్‌షిప్ ఇస్తున్నట్టు తెలిపారు. పరీక్షలో పాల్గొనే విద్యార్థులకు కొన్ని అర్హతలు ఉంటాయని వాటిలో ఇంటర్మీడియెట్ 60 శాతం మార్కులు వచ్చి ఉండాలన్నారు. వార్షిక ఆదాయం రూ.2.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఉండవచ్చన్నారు. అర్హులైన విద్యార్థులకు త్వరలోనే పరీక్ష నిర్వహిస్తామని, ఆసక్తి కల్గిన విద్యార్థులు రిలయన్స్ వెబ్‌సైట్, రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ 18004198800 నెంబర్‌లో సంప్రదించాలని నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

మునిస్వామికి దళిత సంఘాల సత్కారం

యానాం: యానాం రీజినల్ అడ్మినిస్ట్రేటర్‌గా విధులు నిర్వహించి పుదుచ్చేరి సమాచారశాఖ డైరెక్టర్‌గా బదిలీపై వెళుతున్న మునిస్వామిని పలు దళిత సంఘాలు ఘనంగా సత్కరించాయి. అంబేడ్కర్ నగర్‌లోని బుద్ధ పార్కులో దళిత సాహిత్య అకాడమీ దక్షిణ భారత శాఖ అధ్యక్షుడు, సివిల్ రైట్స్ సొసైటీ అధ్యక్షుడు పొనుగుమట్ల విష్ణుమూర్తి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత ఆర్‌ఏవో గిడ్డి బలరామ్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మునిస్వామి విశేష కృషి చేశారు.



సత్కారసభలో మాట్లాడుతున్న మునిస్వామి